# సూత్రధారులు

డా॥ బి.వి.పట్టాభిరామ్ Ph.D

ఎమెస్కో

# విషయక్రమం


| | | |
|---|---|---|
| 1. | గొప్పనాయకుడు - కృష్ణుడు | - 9 |
| 2. | మేనేజ్‌మెంట్ గురువు - భీష్ముడు | - 15 |
| 3. | బాధ్యత తెలిసిన పరిపూర్ణ మానవుడు - శ్రీరాముడు | - 23 |
| 4. | వ్యక్తిత్వ వికాసానికి ఓ పాఠం - వినాయకుడు | - 31 |
| 5. | లక్ష్య నిర్ణయం - అర్జునుడు | - 39 |
| 6. | మొట్టమొదటి పిఆర్ఓ - నారదుడు | - 47 |
| 7. | ఐకమత్యానికి మారుపేరు - పాండవులు | - 53 |
| 8. | ప్రేరణనిచ్చిన ఆచార్యుడు - బుద్ధుడు | - 57 |
| 9. | సమయోచిత వ్యవహర్త - హనుమంతుడు | - 65 |
| 10. | ఉత్తమ సచివుడు - విదురుడు | - 73 |
| 11. | శ్రద్ధ, సహనాలే విజయ సోపానాలు - షిరిడి సాయిబాబా | - 81 |
| 12. | నిబద్ధత, నిజాయితీ, కరుణ - జీసస్ క్రీస్తు | - 89 |
| 13. | కర్తవ్య ప్రబోధకుడు - స్వామి వివేకానంద | - 95 |
| 14. | సానుకూల దృక్పథం - గురునానక్ | - 103 |
| 15. | వ్యూహకర్త - చాణక్యుడు | - 107 |
| 16. | ఆచరణశీలి - మహాత్మా గాంధీ | - 113 |
| 17. | మారాలి, మార్పుతేవాలి - శంకరాచార్యులు | - 119 |
| 18. | గురువులకే గురువు - డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్ | - 125 |
| 19. | త్యాగం, సాహసం మూర్తీభవించిన టంగుటూరి ప్రకాశం | - 131 |
| 20. | నిరాడంబరతకు మారుపేరు లాల్ బహదూర్ శాస్త్రి | - 137 |



గొప్పనాయకుడు

# శ్రీకృష్ణుడు

సమాజం లేదా ఒక సంస్థని నిర్వహించే నాయకుడు కొన్ని ప్రత్యేక లక్షణాలు కలిగి ఉండాలి. అవి సంపూర్ణంగా కలిగిననాడే అతడు చక్కని లీడర్ కాగలుగుతాడు.

లీడరుకి కావలసిన లక్షణాలు ముఖ్యంగా పది ఉంటాయి. అవి 1. నిర్ణయం తీసుకోవటం 2. దర్శకత్వం 3. స్పష్టమైన ప్రణాళిక 4.ప్రేరణ 5. వ్యూహరచన 6. పని రాబట్టగలగటం 7. ముందుచూపు 8. రోల్‌మోడల్ 9. తప్పులు సరిదిద్దటం 10. గైడెన్స్ & కౌన్సిలింగ్ 11. నిరంతరం ప్రేమించటం.

ఇటువంటి లక్షణాలున్న నాయకుడు చరిత్రలో కథానాయకుడుగా కొనియాడబడతాడు. నూరేళ్ళ చరిత్ర గల ఒక పరిశ్రమ కానీ, ఒక రాజకీయపార్టీ కానీ, వార్తాపత్రికకానీ, ఏదైనా సరే, చక్కని నాయకుడు ఉన్న నాడు ప్రజలు ఎప్పటికీ ఇష్టపడతారు. ఎంత చక్కని బ్రాండ్ నేమ్ ఉన్నా, సరైన లీడరు లేనప్పుడు, అది చతికిల పడిపోతుంది.

లీడర్‌షిప్ గురించిన మేనేజ్‌మెంటు పాఠాల్లో శ్రీకృష్ణుడి గురించి, ఈనాడు అంతర్జాతీయ మేనేజ్‌మెంటు స్కూళ్లల్లో ప్రత్యేక పాఠం ఉంది. పైన చెప్పిన పది లక్షణాలు శ్రీకృష్ణుడిలో ఉన్నాయి. పాండవులతో ఉంటూ, వారికి మార్గదర్శిగా, ప్రేరకుడిగా, ఆత్మీయుడిగా, ఆయన చేసిన కార్యాలు, ఈనాటి మేనేజర్లందరికీ స్ఫూర్తి కలిగించకమానవు. అందుకే ఆయన గ్రేట్ లీడర్.



## మేనేజ్‌మెంట్ గురువు

# భీష్ముడు

"నేను సుపరిపాలన అందిస్తున్నాను" అని రాజుగారు అనుకున్నా, లేదా చుట్టూ చేరిన భజనపరులు అన్నా, అందులో నిజం లేకపోవచ్చు. కానీ ఆ మాట ప్రజలు అంటే అది 'సుపరిపాలన' అంటారు భీష్మాచార్యులు.

మేనేజరు అంటే అజమాయిషీ చేసేవాడు కాదు, సమర్థంగా నిర్వహణ చేయగలిగేవాడు. అది రాజ్యం కావొచ్చు. సంస్థ, కుటుంబం ఏదైనా కావొచ్చు. ఆ నిర్వహణ సక్రమంగా, సమర్థంగా, సజావుగా, సమయ సందర్భాలను బట్టి, సమస్యలు తలెత్తకుండా సర్దుకుపోయేలా చేసుకుపోవటమే మేనేజిమెంటు రహస్యం.

మేనేజ్‌మెంటులో విజయం సాధించాలనుకునేవారు, ముందుగా ఏ విషయాన్నైనా బాగా అధ్యయనం చేయటం అలవర్చుకోవాలి. అలా అధ్యయనం చేయనివారికి ఆ పని చేసే అర్హతలేదు. కాబట్టి ముందుగా తన పద్ధతులు మార్చుకోవాలి, తన బలాబలాలు గుర్తించాలి, ఆ తరువాత తన ఆలోచనలను ఆచరణలో పెట్టాలి.

పని నిర్వహణలో, ఎవరు ఏ పని చేయగలరో విశ్లేషించటం ఒక ముఖ్యమైన అంశం. దానికి తగ్గట్టుగా వారికి ఆ పని కేటాయించాలి, తగిన శిక్షణ కూడా ఇవ్వాలి. నిర్వహణకు తగిన వనరులు సమకూర్చుకోటానికి సంస్థ తగిన పరిస్థితులను కల్పించాలి.

ఈనాడు మేనేజిమెంటు రంగంలో కుప్పలు తెప్పలుగా అన్ని భాషల్లో ఎన్నో పుస్తకాలు వస్తున్నాయి. కానీ అంపశయ్యపై పడుకున్న భీష్ముడు అందించిన మేనేజ్‌మెంటు సలహాలు మాత్రం అపూర్వం.